క్లుప్తంగా

మధ్యాహ్న భోజనం తనిఖీ

కాకుమాను: మండలంలోని ప్రభుత్వ పాఠశాల లను గురువారం తహసీల్దార్ వి. వెంకటస్వామి, మండల విద్యాశాఖ అధికారి కె.ఎస్. కిషోర్, ప్రత్యేక అధికారి వి.మంగమ్మలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలసి మధ్యాహ్న భోజనం చేసి ఆహారం నాణ్యత, రుచి, పరిశుభ్రత తమ పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి భోజనం నాణ్యతపై వారి అభిప్రాయా లను తెలుసుకున్నారు. పాఠశాల పరిశుభ్రత, మరు గుదొడ్ల నిర్వహణ, తాగునీటి సౌకర్యం, విద్యా ర్థుల హాజరు తదితర అంశాలను పరిశీలించి, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణం గా మధ్యాహ్న భోజనం అందించాలని సిబ్బం దికి సిఫారసు చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అం దేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులు తెలిపారు.

ప్రొఫెసర్ హలిబాబుకు బ్రిటన్ ఆర్ఎస్ఎస్ ఫెలోషిప్

ఏఎస్ఆర్(పెదకాకాని): ఏఎస్ఆర్ ప్రాంతానికి చెందిన డాక్టర్ వి.హలిబాబుకి బ్రిటన్ రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ (ఆర్ఎస్సీ) ప్రతిష్ఠాత్మక ఫెలోషిప్ అవార్డు రావడం గర్వకారణమని పీఠాధిపతి డా.గుంగాధరావు అన్నారు. ఆదివారం నాగార్జున విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ వి.హలిబాబు ప్రపంచ ప్రఖ్యాత రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ (ఆర్ఎస్సీ). యునైటెడ్ కింగ్‌డమ్ వారి ప్రతిష్ఠాత్మక ఫెలో ఆఫ్ రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ(ఎఫ్ఆర్ఎస్సీ) గా ఎన్నికయ్యారని, రసాయన శాస్త్ర పరిశోధన, బోధన, శాస్త్రీయ రాయబారత్వం, సమాజానికి చేసిన విశిష్ట సేవలను గుర్తించి ఈ అత్యున్నత అంతర్జాతీయ గౌరవాన్ని ఆర్ఎస్సీ ప్రదానం చేసిందన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎస్సీ సభ్యత్వ బృందం అధికారికంగా అభినందనలు తెలియజేస్తూ, ఆయన తన పేరుకు ఎఫ్ ఆర్ఎస్సీ అని గౌరవ హోదాను ఉపయోగిం చవచ్చని పేర్కొన్నదని తెలిపారు. డాక్టర్ హలి బాబు పరిశోధన, ఉన్నత విద్యా పరిపాలన, పీహెచ్‌డి విద్యార్థుల మార్గదర్శకత్వం, అంతర్జా తీయ స్థాయి శాస్త్రీయ ప్రచురణల ద్వారా విశేష కృషి చేశారన్నారు. ఈ గౌరవం అధ్యాత్మ జ్ఞాన క్షేత్రం విశ్వవిద్యాలయానికి, రాష్ట్రానికి భారతీయ శాస్త్ర సమాజానికి గర్వకారణమని విశ్వవిద్యా లయ ఉపకులపతి, రిజిస్ట్రార్, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పేర్కొన వ్యక్తం చేశారు.

రైలులో తప్పిపోయిన వ్యక్తి

కాకినాడ టౌన్: రైలు ప్రయాణం చేస్తున్న వ్యక్తి ఒంటిపై దుస్తులు లేక తప్పిపోవడంతో కుటుంబ సభ్యులు గుర్తు పట్టలేకపోవడంతో కాకినాడ జీజీహెచ్ పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశారు. కాకినాడ జీజీహెచ్ ఎదుట అపస్మారక స్థితిలో ఉన్న ఒక వ్యక్తిని ఆటోలో తీసుకువచ్చి ఆసుపత్రిలో చేర్చి వెళ్లిపోయారని, ఆ వ్యక్తి పేరు తోట త్రిమూర్తులు అని, తాను ప్రయాణించిన రైలులో తప్పిపోయినట్లు తెలిపారని పోలీసులు తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సయ్యద్ జయావుద్దీన్
- చేబ్రోలులో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జయావుద్దీన్

చేబ్రోలు: నేటి కాలంలో సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతు న్నప్పటి సైబర్ నేరాలు కూడా విస్తరిస్తున్నాయని, వీటి పట్ల ప్రజలు అత్యంత జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జయావుద్దీన్ తెలిపారు. మండల కేంద్రమైన చేబ్రోలులోని గాలి గోపురం ప్రాంతంలో గురువారం రాత్రి సైబర్ నేరాలు, రక్షణపై అవగాహన సదస్సు జరిగింది. జడ్జి సయ్యద్ జయావుద్దీన్ మాట్లాడుతూ నేటి కీక బలే యుగంలో ఆంధ్రాయిల్, సాట్జ్‌హాప్ వంటి ఒక్కటి చేతిలో జారిపోయాయని, దీనిని ఆసరాగా చేసుకొని సైబర్ నేరగాళ్లు అమాయకులను మోసం చేస్తున్నారన్నారు. బ్యాంకు బాలాలు వివరాలు, ఓటీ పీలు, పిన్ నెంబర్లు ఎవరితోను పంచుకోవద్దని, ఎప్పటికప్పుడు పాస్‌వర్డ్‌లను మార్చుకుంటూ అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. ఒకవేళ సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 కాల్ సెం టర్ నంబరుకు తక్షణమే ఫిర్యాదు చేయాలని వివ రించారు. 2025లో నమోదైన హత్యలు, దుంగ, ఎర్ర చందనం గురించి తెలియజేశారు. సైబర్ బిడ్డకుండు గ్రామం గురించి తెలిపారు. గుంటూరు అదనపు అడిషనల్ సివిల్ జడ్జి మహ్మద్ గౌస్ మాట్లాడుతూ సైబర్ నేరాలపైజాగ్రత్తగా ఉం డేలా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు న్యాయ సేవాధికార సంస్థలు కృషి చేస్తున్నాయన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే లోక్ అదాలతలను సద్వినియోగం చేసుకొని చిన్న చిన్న నేరాలకు సం బంధించిన కేసులను పరిష్కరించుకోవచ్చు నన్నారు. స్థానిక ఎస్ఐ సీపీ నారాయణ, న్యాయవా దులు, గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

'అభయ్ ఆటో'పై అవగాహన

కూపరిలోడ్ గుర్తించి ఆటోడ్రైవర్లకు వివరిస్తున్న, నల్లపాడు పోలీసులు

గుంటూరు టౌన్: జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు నల్లపాడు పోలీస్ స్టేషన్ పరి ధిలోని సున్నపుబట్టీసెంటర్‌లో నల్లపాడు పోలీసులు అభయ్ ఆటో కూపరిలోడ్ అవగాహన కార్యక్ర మాన్ని గురువారం నిర్వహించారు. ఆటో డ్రైవర్ల జంటకూ ఈ యాప్‌ని డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. నగరంలో అభయ్ ఆటో గుంటూరు రీజియన్ యాప్, కూపరిలోడ్ ఆధారిత వ్యవస్థను ప్రారంభించాలని తెలిపారు. సమాజంలో మహి ళలు, సాధారణ ప్రజలు ప్రయాణ రక్షణే జిల్లా పోలీస్ యంత్రాంగం సరికొత్త రీజియన్ విజ్ఞానికి శ్రీకారం చుట్టేందన్నారు. నగరంలోని ఆటో రిక్షా స్టే సన్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, వాహన పిట్నెస్ సర్టిఫికెట్ ఉన్న ఆటోలకు పరిశీలించి ప్రత్యేక కూపరి లోడ్‌తో రిజిస్ట్రేషన్ నెంబర్‌లను కేటాయించారు. కూపరిలోడ్ ఆటో ముందు, వెనుక భాగంలో పాలు ప్రయాణికులకు స్పష్టంగా కనిపించేలా లోపలి వైపు కూడా అతికించాలని తెలిపారు. ఈ యాప్‌ను ప్రతి ఒక్కరూ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. నల్లపాడు పోలీస్ స్టేషన్ పోలీసులు తదితరులున్నారు.

విజయవంతంగా భుజం మార్పిడి ఆపరేషన్

సీనియా సమావేశంలో మాట్లాడుతున్న, డాక్టర్ ప్రీతమ్ పంటా తదితరులు

గుంటూరు మెడికల్: గుంటూరులో శ్రీరంకుల మల్లిస్పెషాలిటీ హాస్పిటల్‌లో వైద్య రంగంలో అరు దైన శస్త్రచికిత్స చేసి రికార్డు సృష్టించారు. షోల్డర్ రీప్లే స్మెంట్ (భుజం మార్పిడి) ఆపరేషన్ విజయవంతం గా నిర్వహించినట్లు గురువారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ప్రీతమ్ పంటా వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో అరుదైన సర్జరీ చేయడం ఇదే మొట్ట మొదటిసారి అన్నారు. భుజం అరిగిపోవడం, రోటే టర్ కఫ్ కండరాలు పూర్తిగా నెల్లూరికి దీర్ఘకాలిక నొప్పితో రెండ్లు ఎత్తలేక పోవడం, రోజువారి పనులు కూడా చేయలేని పరిస్థితులో ఉన్న రోగికి ఈ భుజం మార్పిడి ఆపరేషన్ చేయడం జరిగిందన్నారు. ఈ సర్జరీ భుజ మార్పిడి ఆపరేషన్ అత్యంత ప్రతిష్ఠాత్మకమైన విభాగాల్లో ఒకటన్నారు. ఈ సర్జరీ తమకాక రాలిగి వారాల్లో రోగి తమ పనులు తాను చేసుకోవచ్చని తెలి పారు. ఖర్చుకి వచ్చు జరాంటి క్లిష్టమైన శస్త్రచికిత్సల కోసం హైదరాబాద్, చెన్నై, బెంగళూరు మరి కొన్ని నగరాలకు వెళ్లాల్సి వచ్చేదని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రా లలో గుంటూరులోని శ్రీ రంకుల మల్లిస్పెషాలిటీ హాస్పిటల్‌లో అందుబాటులో ఉండటం ఆంధ్రుల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. భుజపు నొప్పి, నిద్రపట్టకపోవడం, చెయ్యి పైకి ఎత్తలే కపోవడం, రాత్రిళ్లు నొప్పితో సతమతమవడం, జట్టు దువ్వుకోవడం, దుస్తులు ధరించడం వంటి పనులు చేయడంలో ఇబ్బంది ఉంటే వెంటనే షోల్డర్ సమస్యలను సంప్రదించాలన్నారు. సరైన సమయంలో చికిత్స తీసుకుంటే మంచి ఫలితాలు సాధ్యమవు తాయని చెప్పారు. సమావేశంలో డాక్టర్ విజయశేఖర్ ఉప్పులూరి, ఆసుపత్రి సిబ్బంది, శస్త్రచికిత్స చేయం చేసిన సీనియర్ పేషెంట్ పాల్గొన్నారు.

ప్రత్తిపాడు సీహెచ్‌సీకి డిప్యూటేషన్‌పై పీజీ డాక్టర్

ప్రత్తిపాడు సీహెచ్‌సీలో గర్భిణి వైద్య పరీక్షలు చేస్తున్న, డాక్టర్ సంధ్యారాణి

ప్రత్తిపాడు: 'సాక్షి' కథనంపై వైద్య శాఖ స్పందించింది. ప్రత్తి పాడు సీహెచ్‌సీ తో పాటు జిల్లాలోని కొన్నిచోట, సీహెచ్‌సీల్లో గైనాకాలజిస్టులు లేక పోవడంతో గర్భిణులు, బాలింతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇల్లా సౌండ్ స్పెషలిస్ట్ మినహా కూడా మూలకు లేని దుస్థితిపై పోతున్నాయంటూ.. ఈ నెల 27న తేదీన 'సత్యం ప్రచార వేదిక'! శీర్షిక కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే. ఈ నేప థ్యంలో గర్భిణులకు ప్రసూతి వైద్య సేవలు (ఎంసీహెచ్) అందుబాటులోకి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ చర్యలు చేపట్టింది. జిల్లాలో భాగంగా తెనాలి జిల్లా ఆసుపత్రిలో డీఎన్ (పీజీ)గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సాంధ్య సంధ్యా రాణిని ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)కు తాత్కాలికంగా పది రోజుల పాటు డిప్యూటేషన్‌పై నియమిస్తూ డీసీహెచ్ఎస్ రం గారావు ఉత్తర్వులు జారీ చేయడంతో గురువారం ఆమె అక్కడ విధుల్లో చేరారు. గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇప్పుడు జిల్లా రాణి ప్రత్తిపాడు సీహెచ్‌సీలో సేవలందించనున్నా రు. గర్భిణులకు ప్రసూతి పూర్వ వైద్య సేవ లను బలోపేతం చేయడంతో పాటు మాతృ ఆరోగ్య కార్యక్రమాలు అమలును పర్యవేక్షించను న్నారు.

నేడు వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల సమావేశం

గుంటూరు టౌన్: నగరంలోని జీకేసీ కళాశాల రోడ్డులోగల వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు నియోజక వర్గ సమన్వయకర్త అంబటి శ్రీనివాస్‌కుమార్ నివాసంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు పార్టీ అన్ని అనుబంధ విభాగాల నియోజకవర్గ అధ్యక్షులు, మండల అన్ని అనుబంధ విభాగాల అధ్యక్షుల ముఖ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో పిఠాపు రం వర్గ, మండల అన్ని అనుబంధ విభాగాల అధ్యక్షులు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు.

అపరాల సాగుపై అవగాహన

కాకుమాను: ప్రస్తుత వర్షాలకు పరిస్థితులను దృ ష్టిలో ఉంచుకుని రైతులు పప్పు సాగుకు బదులుగా అపరాల పంటల్లో మినుము, పెసర పంటలను సాగు చేసేలా అవగాహన కల్పించాలని తహసీ ల్దార్ వి.మోహనస్వామి అధికారులను ఆదేశిం చారు. గురువారం కాకుమాను తహసీల్దార్ కార్యా లయంలో ఆయన అధ్యక్షతన వ్యవసాయ, రెవెన్యూ శాఖ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి, రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

వాటర్ ట్యాంక్ రోపు శుభ్రం చేస్తున్న, కార్మికుడు

పొన్నూరు: మండలంలోని ఉప్పులూరు గ్రామ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా పం చాయతీ అధికారులు తెలిపారు. గ్రామంలోని మంచినీటి చెరువు పాడుపడ్డి, నీటిలో నాచు పెరిగి అపరిశుభ్రంగా ఉంటే, ఎస్ఎస్ ట్యాంకు శిథిలావస్థకు చేరి భద్రతకు ప్రమాదం పొంచి ఉన్నదని గ్రామస్థులు పడుతున్న ఇబ్బందులపై 'ఉప్పుడు నీటి మాటేంటి' శీర్షిక 'సాక్షి' లో బుధవారం ప్రచురితమైన కథనానికి అధికారులు గురువారం స్పందించి, ప్రజలను ద్వారా వివరణ అడ్డారు. 750 గృహాలు, 2515 జనాలు ఉన్న గ్రామంలో దళిత మందిరపేట పరిసరాల ద్వారా నీటి సరఫరా జరుగుతుందని తెలిపారు. నీటిని శుభ్రపరచి, క్లోరినేషన్ చేసి నీటి సరఫరా చేసే విధంగా చర్యలు చేపడుతు న్నట్లు తెలిపారు. ట్యాంక్ శుభ్రపరచి తేనిని నూరిపే బోర్లను పిల్చాలు చేయడమున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ సర్పంచి పాత ట్యాంకులు పరిశుభ్రపరచి, రంగులు వేసి, ట్యాంకు పైకి ఎక్కే సిస్సర్ వారి చేయించే విధంగా పంచాయతీ అధికారులను ఆదేశించి నట్లు తెలిపారు.

గోరంట్లలో గురుపౌర్ణమి ప్రత్యేక పూజలు

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న, తులసీ దళ్ళచారణ

గుంటూరు టౌన్: అమరావతిరోడ్డు గోరంట్లలో వెం కట శ్రీ నిలయ సాయిబాబా మందిరంలో గురుపౌ ర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేద సీర్స్ ఎగ్జిక్యూటివ్ ప్రైయర్ తులసీ భర్వరణకే పాల్గొన్నారు. దేవస్థానం ట్రస్టీలు, దేవా లయం పరిధిలోని యువత అధ్యక్షులు, గోరంట్ల మాజీ సర్పంచ్ ఎర్రంశెట్టి వేణుగోపాల్ అధ్యక్షులతో దేవ స్థానం కమిటీ సభ్యులు కలసి గురుపౌర్ణమి వేడుకల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భగవద్గీత మాట్లా డుతూ గురు వెంగళే జీవన దీపమని, భక్తి మార్గమే శాశ్వత సత్యమన్నారు. సాయిబాబా కృపతో మనిషి ప్రశాంతంగా ఉండలంటన్నారు. గురుపౌర్ణమి ఇదు నాడా నిలిచే జ్ఞానాన్ని అందిస్తుందని కొనియాడారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు, హారతులు, భజనలతో ఆలయ ప్రాంగణాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపారు. ఈ సందర్భంగా గురు మాస్టర్లకు కృతజ్ఞతలు, సాయిబాబా ఆశీస్సులు, భక్తుల కు సమిష్టిగా ప్రసాదాలుగా నిలిచాయి. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం, సత్సంగాలు, ధార్మిక కార్యక్రమాలను నిర్వహించి నేటి, గురుపౌర్ణమి యొక్క ఆధ్యాత్మిక ప్రాశస్త్యతను మరింతగా ప్రచార పరిచేశారు. విజ్ఞాన శ్రీనివాసరావు, జాన్ శ్రీను, పాల పాటి సాయి, గుడి సతీష్, కుమార్, తెలుగోలు వెంక టరావు, రోజు రంగారావు, గాలాల సాయిరాం, వెంగ సతీష్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ అధ్యాపకుల సేవలను క్రమబద్ధీకరించాలి

ఏఎంయూ ప్రధాన ద్వారం వద్ద రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న, కాంట్రాక్ట్ అధ్యాపకులు

ఏఎంయూ(పెదకాకాని): ఏఎంయూ కాంట్రాక్ట్ అధ్యా పకుల సేవలను తక్షణమే క్రమబద్ధీకరించాలని సం ఘం అధ్యక్షుడు డాక్టర్ కోనాల తిరుమలరావు అన్నారు. ఆదివారం నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట ఒప్పంద అధ్యాపకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారానికి 33వ రోజుకు చేరుకున్నాయి. ఈ రిలే నిరాహార దీక్షలో భాగంగా డాక్టర్ సి.వెంకటేశ్వర్, డాక్టర్ ఏజీవీ రాధిక, డాక్టర్ కె.విజయ్ కిషోర్‌లు దీక్ష కిరణంలో పాల్గొన్నారు. దీనికి సంఘీభావంగా ఒప్పం ద అధ్యాపకులు కూడా తమ బోధనా కార్యక్ర మాలు మానేసి అనంతరం నిరసన శిబిరాలకు చేరుకొని ఉద్యమంలో పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి అర్హ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు చేపట్టిన రిలే నిరాహారదీక్షల్లో భాగంగా అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కు ప్రకారం తమను కూడా రెగ్యులర్ అధ్యాపకులతో సమానంగా పరిగణించాలన్నారు. యూజీసీ పే స్కేళ్లను అమలు చేయాలని, కాంట్రాక్ట్ అధ్యాపకుల సేవలను తక్షణమే విధులకు ఎదుర్కోవాలి, పోలీసుల సహాయం ఎలా పొందాలి అనే అంశాలపై వివరించారు. మహిళా రక్షణ చట్టాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సైబర్ భద్రత, సామాజిక మాధ్యమాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. అత్యవసర సహాయం అవసర సమయంలో విద్యార్థినులు భయ పడకుండా 112, 100 నంబర్లకు కాల్ చేసి పోలీసు ల సేవలను పొందాలని తెలిపారు. డయల్ 100, శక్తి యాప్ ద్వారా పోలీసులను తక్షణమే సంప్రదిం చాలని కోరారు. కళాశాల అధ్యాపకులు, నల్లపా డు పోలీస్ సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

మహిళా రక్షణ, చట్టాలపై అవగాహన

గుంటూరు టౌన్: మహిళల భద్రత, వారిపై జరిగే నేరాల నియంత్రణే లక్ష్యంగా నల్లపాడు పోలీసుల ఆధ్వర్యంలో గురువారం గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల, కల్లూరారిపాలెంలోని విజ్డో రియా ఫార్మసీ కళాశాలలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లా డుతూ మారుతున్న సమాజంలో మహిళలు, విద్యా ర్థినులు తమ హక్కులు, చట్టాలపై పూర్తి అవగా హన కలిగి ఉండాలని సూచించారు. సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న వివిధ రకాల నేరాలు, ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు, వేధింపులను ఏ విధంగా ఎదుర్కోవాలి, పోలీసుల సహాయం ఎలా పొందాలి అనే అంశాలపై వివరించారు. మహిళా రక్షణ చట్టాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సైబర్ భద్రత, సామాజిక మాధ్యమాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. అత్యవసర సహాయం అవసర సమయంలో విద్యార్థినులు భయ పడకుండా 112, 100 నంబర్లకు కాల్ చేసి పోలీసు ల సేవలను పొందాలని తెలిపారు. డయల్ 100, శక్తి యాప్ ద్వారా పోలీసులను తక్షణమే సంప్రదిం చాలని కోరారు. కళాశాల అధ్యాపకులు, నల్లపా డు పోలీస్ సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

చలపతి ఫార్మసీలో అంతర్ కళాశాలల స్టార్టప్ పోటీలు

విజేతలతో కలాశాల యాజమాన్యం, అధ్యాపకులు

గుంటూరు టౌన్: పట్టణ పరిధిలోని చాం దుపట్ల రంపచి ఫార్మసీ కళాశాలలో గురువారం ఇంటర్ కళ శాలల స్టార్టప్ పోటీలను నిర్వహించారు. విద్యార్థులను ఉద్యోగ అవకాశాల వైపు మాత్రమే కాకుండా, సృజనా త్మక ఆవిష్కరణల, విజయవంతమైన పారిశ్రామికవేత్త లుగా దీర్చడమనే లక్ష్యంతో కళాశాల ప్రమాణ కమిటీ నుంచి ఐఆర్ఎల్ సంయుక్తంగా కార్యక్రమాలు నిర్వ హించారు. సంబంధిత విద్య సంస్థల సెక్రటరీ వై.సుబతీ కుమార్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఐఆర్ఎల్ ఐఐటీ పాలక్కాడ్‌కు చెందిన డాక్టర్ ఎన్. జగదీష్‌బాబు, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డెప్యూటీ డాక్టర్ ఎన్. కమలేష్‌పాటిల్, స్వామ్స్ ఐఆర్ఎల్ డైరెక్టర్ డాక్టర్ వి.పాండురంగారావు ప్రసంగించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ నారెడ్డి రామిరెడ్డి మాట్లాడుతూ ఈ స్టార్టప్ పోటీ విద్యార్థులలోని సృజనాత్మకత, పరిశోధన దృక్పథం పారిశ్రామికపరంగా ఎదగాలనే సంకల్పాన్ని ప్రోత్సహిం చే ఒక విశిష్ట కార్యక్రమంగా నిలిచిందన్నారు. పోటీలో ప్రతి బృందానికి తమ ప్రాజెక్టును సమర్పించ మరియు ఎదుట వివరించడానికి 10 నిమిషాల సమయం కేటా యించారు. ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేసి విజేత లకు రూ.లక్ష నగదు బహుమతులు అందజేశారు. స్టార్టప్ బిగ్బాంగ్ పోటీలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన 18 కళాశాలల నుంచి విద్యార్థులు పాల్గొని మొత్తం 81 వినూత్న స్టార్టప్ ఆలోచనలను ప్రదర్శించారు. కాన్సెప్ట్ స్టేజ్‌మెంట్ స్టేజ్‌లో మొత్తం 30 మంది విద్యార్థులు పాల్గొనగా ప్రతిభ కనబరిచిన 8 మంది విద్యార్థులను ఫైనల్‌కు ఎంపికచేశారు. స్టార్టప్ బిగ్బాంగ్ పోటీలో మొత్తం గా నిర్వహించిన ఆఫ్ పిచ్డ్, గుంటూరు విజ్ఞాన కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, కాకినాడ ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, తమిళనాడు వెల్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్, చెన్నాంబలి ఆంధ్ర ఆర్ట్స్ & సైన్స్ కళాశాల విద్యార్థులు విజేతగా నిలవగా విద్యార్థులు విజేతగా స్టార్టప్ ఆలోచనలతో ఆకట్టు కుంటే ప్రైజులు అందుకున్నారు.

రీసర్చ్ అడ్మిషన్ల గడువు పొడిగించాలని వినతి

ఏఎన్ఆర్(పెదకాకాని): యూనివర్సిటీలో రీసెర్చ్ అడ్మిషన్ల గడువు పొడిగించాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ఆదివారం వీసీ నాగేశ్వరరావు ప్రసాద్ కుమార్, అంబేద్కరావులు గురువారం ఒక ప్రకట నలో కోరారు. విద్యార్థులు కాలేజీల వారీగా దాఖలుచే సిన డాక్యుమెంట్ల గడువుకోసం పీజీ కోర్సులకు మరో 10 రోజుల పాటు గడువు పొడిగించా లన్నారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఈ నిర్ణయం లో కలుగజేసుకోవాలన్నారు. ఇదే అభ్యర్థన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, దృష్టికి తీసుకు వెళ్లి తున్నట్లు వారు తెలిపారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ ... నిజాయితీకి మరో పేరు / భారత ప్రభుత్వ రంగ సంస్థ

CO- SAM(Stressed Asset Management) పి.నెం.9-55, కార్పొరేట్ ఆఫీస్, 12 అంతస్తు, కార్పొరేట్ టోర్ సెంటర్, నారాయణ, మణిపాల్ - 576007, కర్ణాటక. ఫోన్: 0820-2425180, E Mail: cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) తో చదువబడిన రూల్ 9(1) క్రింద రుణగ్రహీతలకు & రిజిస్టర్డ్ అప్రమత్తతకు & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇ -వేలం తేదీ మరియు సమయం : 24-08-2026 ఉ: 11.00 గంటల నుండి సా: 4.00 గంటల వరకు

బయానా డిపాజిట్‌కు ఆఖరు తేదీ : 23-08-2026, సాయంత్రం 4 గంటల లోపు | రిజర్వ్ ధర మొత్తం : 10,000/-

బయానా డిపాజిట్ చెల్లించాల్సిన మొత్తం చెల్లించాల్సిన చిరునామా: సెక్యూరిటీ హామీదారు పేరిట చెక్కు (A/c No. 8570100700000203) ద్వారా చెల్లించాలి

ప్రతిపాదిత ఆస్తి వివరాలు, రిజర్వ్ ధర మరియు బయానా డిపాజిట్ / తేదీలు మొత్తం వివరాలు

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని	రిజర్వ్ ధర	బయానా డిపాజిట్
[illegible]	రూ. 4.75 లక్షలు	రూ. 0.475 లక్షలు

ఇ-వేలం నియమాలు / నిబంధనలు:
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8 మరియు 9 నిబంధనలకు అనుగుణంగా ఇవి ఆస్తుల అమ్మకాలు.
2. ఆస్తులను "ఏదేమైనా ఉన్నవి ఉన్నట్లు, అక్కడ ఉన్నవి ఉన్నట్లే" అనే పద్ధతిలో విక్రయించబడతాయి.
3. ఆస్తి పై ఎటువంటి క్లెయిమ్ లేదా బకాయి ఉన్నట్లయితే, అది కొనుగోలుదారుడి బాధ్యత మరియు బ్యాంకు దాని గురించి ఎటువంటి బాధ్యత వహించదు.
4. అమ్మకపు ధృవీకరణ తేదీ నుండి 15 రోజుల లోపల అమ్మకపు మొత్తాన్ని ఇవ్వడానికి కొనుగోలుదారు బాధ్యత వహిస్తారు. ఆలస్యం అయితే చెల్లించిన మొత్తం జప్తు చేయబడుతుంది మరియు ఆస్తి మళ్లీ విక్రయించబడుతుంది.
5. అమ్మకపు ఇ-వేలం పోర్టల్ https://baanknet.com ద్వారా ఆన్‌లైన్‌లో నిర్వహించబడుతుంది. తేదీ: 24.08.2026న ఉదయం 11.00 గంటల నుండి సా: 4.00 గంటల వరకు నిర్వహించబడుతుంది.
6. అమ్మకపు తేదీకి పైన పేర్కొనబడిన రిజర్వ్ ధర మరియు బయానా డిపాజిట్ మొత్తం https://baanknet.com & www.pnbindia.in వెబ్‌సైట్‌లలో ప్రచురించబడుతుంది.

SARFAESI చట్టం 2002 లోని రూల్ 8(6) r/w 9(1) క్రింద ఇవ్వబడిన అమ్మకపు ప్రకటన

తేదీ : 29-07-2026, ప్రదేశం : విజయవాడ | సంతకం/- అథీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

భ్రమరాంబ అమ